Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 249 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 16 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ : రాజ్‌నాథ్



**పుట్టపర్తి, (రాజధాని వార్తలు):** యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్లతో ఏఎంసిఏ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి – కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు.

## ఏఎంసీఏ ప్రాజెక్టు రాయలసీమ అభివృద్ధిలో కీలక మైలురాయి : సీఎం చంద్రబాబు




**పుట్టపర్తి, (రాజధాని వార్తలు):** రాయలసీమ లక్ష్యాలను చేరడమే కాదని.. లక్ష్యాలను ఛేదిస్తోందంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రక్షణ రంగంలో భారత్ బలోపేతానికి ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చేపడుతున్న ఏఎంసిఏ ప్రోగ్రామ్ ఫెసిలిటీ కేంద్రం రాయలసీమ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి ఈరోజు ఏఎంసీఏ ప్రాజెక్టు శంకుస్థాపనకు హాజరయ్యానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో స్వదేశీ రక్షణ సాంకేతికతల్లో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందని ఉద్ఘాటించారు. స్టెల్త్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ అవియానిక్స్, సమగ్ర యుద్ధ విమాన సాంకేతికతలో ఏఎంసీఏ ప్రోగ్రామ్ కీలకమని వ్యాఖ్యానించారు. ఈరోజు రాయలసీమలో కీలక రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో 9 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. వ్యూహాత్మక తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఏపీకి ఏఎంసీఏ ప్రాజెక్టు.. ఎక్స్‌లో పవన్ కల్యాణ్ స్పందన






**అమరావతి, (రాజధాని వార్తలు):** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏఎంసీఏ ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పవన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

**పవన్ ట్వీట్..**

'రక్షణ, ఏరోస్పేస్, డీప్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ఒక శక్తి కేంద్రంగా మారే ప్రయాణంలో ఇది ఒక కీలకమైన మైలురాయి. రూ.15,800 కోట్ల పెట్టుబడితో 650 ఎకరాలలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ & ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌తో పాటు ప్రధాన రక్షణ, డ్రోన్ ఎకోసిస్టమ్ ప్రాజెక్టులను స్థాపించడం అనేది, నవకల్పన ఆధారితవృద్ధి, వ్యూహాత్మక స్వావలంబన దిశగా ఒక చరిత్రాత్మక ముందడుగు. సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, 7,500కు పైగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అంచనా. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. భారతదేశ వ్యూహాత్మక రక్షణ వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ పాత్రను బలోపేతం చేయడానికి నిరంతరం మద్దతు ఇస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్... పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు, భవిష్యత్తు – సిద్ధ పెట్టుబడుల కోసం తన దార్శనికతను బలోపేతం చేస్తూనే ఉంది' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## ఏపీ సీఎస్ సాయి ప్రసాద్ పదవీకాలం పొడిగింపు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిం చేందుకు కేంద్రం అంగీకరించింది. జూన్ 1 నుంచి నవంబర్ 30 వరకు ఆయన సీఎస్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర సాధారణ పరిపాలన శాఖ (డీఓపీటీ) అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. AIS (ఆల్ ఇండియా సర్వీసెస్) రూల్ 16(1) (DCRB) 1958 ప్రకారం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డీఓపీటీ అండర్ సెక్రటరీ రాజేశ్ కుమార్ యాదవ్ లేఖలో స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోనే (మే నెల) సాయి ప్రసాద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. ఆయన పదవీకాలం పొడిగింపునకు కేంద్రం అనుమతి చ్చింది. దీంతో నవంబర్ 30, 2026 వరకు సాయి ప్రసాద్.. ఏపీ సీఎస్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖకు కేంద్రం ఈ అధికారిక సమాచారాన్ని అందించింది.

## గుంటూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకలం.. 50 మందికి అస్వస్థత

**గుంటూరు జిల్లా, (రాజధాని వార్తలు):** గుంటూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. చేబ్రోలు మండలం కొత్తరెడ్డి పాలెంలో జరిగిన ఈ ఘటనలో దాదాపు 50 మంది గ్రామస్థులు అస్వస్థతకు గురయ్యారు. స్థానికంగా ఉన్న బేతస్థ ప్రార్థనా మందిరంలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భోజన వసతులు కల్పించారు. అయితే నిన్న (గురువారం) రాత్రి మిగిలిపోయిన ఆహారాన్ని శుక్రవారం కొందరు గ్రామస్థులు తిన్నట్లు సమాచారం. ఆహారం పాడై ఉండటంతో తిన్న కాసేపటికే పలువురు అస్వస్థతకు గురయ్యారు.

**విషమంగా ఆరుగురి ఆరోగ్య పరిస్థితి..**

ఆహారం తిన్న కొద్ది గంటల్లోనే పలువురికి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. ఒక్కసారిగా గ్రామంలో పలువురు అస్వస్థతకు గురి కావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పరిస్థితి విషమంగా మారడంతో బాధితులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని మెరుగైన చికిత్స కోసం తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.




**కొత్తరెడ్డిపాలెంలో భయాందోళనలు**

ఈ ఘటనతో కొత్తరెడ్డిపాలెం గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. మిగిలిపోయిన ఆహారాన్ని సరైన విధంగా నిల్వ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఆహారం త్వరగా పాడయ్యే అవకాశం ఉండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. నిల్వ ఉంచిన ఆహారాన్ని తిరిగి వినియోగించే ముందు నాణ్యతను పరిశీలించాలని హెచ్చరిస్తున్నారు. గుంటూరు జిల్లాలో చోటు చేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.



# సీఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

## - అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
## - ముఖ్యమంత్రి రాక మత్స్యకారులకు పండుగ రోజు : ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి
## - అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎం సభను విజయవంతం చేయాలని పిలుపు





**కావలి, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట పర్యటనకు ఎక్కడా లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో ఈనెల 19న సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని చెప్పారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల పెంట వద్ద హెలీప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, సీఎం కాన్వాయ్ రాకపోకలు, బందోబస్తు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, మొదలైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బహిరంగ సభ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి కావలి నియోజకవర్గానికి విచ్చేస్తున్నారని, ఇది తమ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సముద్రంలో సాహసోపేతంగా ప్రాణాలను పణంగా పెట్టి మత్స్యకారులు మత్స్య సంపద సేకరించి జీవనం గడుపుతారని, అటువంటి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా తోడుగా ఉంటుందని భరోసా కల్పించేందుకే స్వయంగా ముఖ్యమంత్రి తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసి మత్స్యకార సేవలో కార్యక్రమంలో పాల్గొంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రాక కోసం ఈ ప్రాంత మత్స్యకారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని, సీఎం రాక వాళ్లకు ఒక పండగ రోజుగా భావిస్తూ సీఎం పర్యటన ఏర్పాట్లలో వారు కూడా భాగస్వాములు అవుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. జిల్లా యంత్రాంగం అందరూ సీఎం పర్యటనను విజయవంతం చేసి జిల్లా కలెక్టర్‌కు, తనకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, మత్స్యకారులను ప్రేమతో సీఎం సభకు ఆహ్వానించి, అంతే ప్రేమతో వారిని తిరిగి పంపే వరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ సౌజన్య, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు ఎలీషా, పావని, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రన్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


**తుమ్మలపెంట గ్రామస్తుల ఆనందం**

మత్స్యకార సేవలో పథకం ప్రారంభోత్సవానికి తమ గ్రామానికి ముఖ్యమంత్రి స్వయంగా రావడం పట్ల తుమ్మలపెంట గ్రామం మత్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తుమ్మలపెంట గ్రామానికి 1987 లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు విచ్చేసి దళారీ వ్యవస్థ నిర్మూలించేందుకు సంఘటిత మత్స్య అభివృద్ధి పథకం ప్రారంభించారని ఎన్‌డిసిసి బ్యాంకు మాజీ వైస్ చైర్మన్, స్థానిక నేత పాలడుగు రంగారావు గుర్తు చేశారు. అప్పట్లో రామారావు తమ గ్రామంలో పక్కా ఇళ్లు 200 మందికి కట్టించారని, సబ్సిడీపై వలలు, బోట్లు అందించారని చెప్పారు. 2004 సునామీ సమయంలో నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసి బాధితులను పరామర్శించి సహాయ సహకారాలు అందించారని, మళ్లీ ఇప్పుడు తమ గ్రామానికి సీఎం రావడం చాలా సంతోషంగా ఉందని మత్స్యకారులు చెబుతున్నారు.

# 47వ డివిజన్‌లో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో మెగా వాటర్ పైప్‌లైన్ డివిజన్ మొత్తం డ్రైవ్









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గౌరవనీయులు మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, నెల్లూరు నగర 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. గిడ్డంగి వీధిలోని బిర్యానీ సెంటర్ ప్రాంతంలో 'మెగా వాటర్ పైప్‌లైన్'ను మున్సిపల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జానీ, పబ్లిక్ హెల్త్ ఏఈ, డిఈలతో కలిసి కార్పొరేటర్ రామకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫీల్డ్‌లో జరుగుతున్న చిన్న చిన్న లోపాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సరిదిద్దాలని సూచించారు. అలాగే నూతన వాటర్ పైప్ లైన్ కనెక్షన్ల గురించి ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని మున్సిపల్, మెగా సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గుప్తా పార్క్ మరియు నారాయణరావుపేట ఏరియాలో ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మురికినీరు రోడ్డు మీదకి పారడంతో మున్సిపల్ సిబ్బంది మరియు గల్ఫర్ మిషన్‌తో యుజిడి బ్లాక్స్ క్లియర్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాల్లో యూనిట్ ఇన్‌ఛార్జ్ కోటపాటి రాజా, దీూజ రామిశెట్టి గిరిబాబు, శ్రీకాంత్ రెడ్డి, ఐటిడిపి జనరల్ సెక్రెటరీ విజయ్, మైలాపూర్ పెంచలయ్య, తాళ్లపాక చంద్ర మరియు మెగా ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పలంకలో బడి పిలుస్తోంది ప్రచార రథానికి శ్రీకారం





**కరప, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా కరప మండలం ఉప్పలంక గ్రామంలో 'బడి పిలుస్తోంది' ప్రచార రథాన్ని కాకినాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.వి.సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. విద్యార్థులు పేదరికంతో విద్యకు దూరం కాకూడదని, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా రుచికరమైన పౌష్టికాహారం అంది స్తున్నామని, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యాసంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సుమారు 3,000 రూపాయల విలువైన కిట్లు అందించడం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు అమ్మలాంటి శిక్షణ, నాన్నలాంటి రక్షణ, నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం అందించే సౌకర్యాలను ప్రజలకు వివరిస్తూ, అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్చాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ అకడమిక్ మానిటరింగ్ అధికారి జగన్మోహన్, మండల విద్యాశాఖ అధికారులు కె.బి. కృష్ణవేణి, పి.సత్యనారాయణ, గురజానపల్లి ప్రధానో పాధ్యాయలు సాయి మోహన్, ఉప్పలంక పాఠశాల ప్రధానోపాధ్యాయలు లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు దుర్గా మహేశ్వరరావు, గేదెల అరుణ్ కుమార్, వినపోతు ప్రసాద్, కాటాడి నాగమణి, సీఆర్‌పీ నాగలక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని, ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది : టీపీసీసీ చీఫ్




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకు పుడుతుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డితో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరగనున్న సర్ ప్రక్రియపై సుదర్శన్ రెడ్డితో వారు చర్చించారు. అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. 14 రాష్ట్రాల్లో సర్ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. దుర్మార్గంగా ఓట్ల ప్రక్రియ జరిగిందంటూ మండిపడ్డారు. అందుకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలే నిదర్శమన్నారు. దేశంలో 8.2 కోట్ల ఓట్లు జోడిస్తే.. 5.90 లక్షల ఓట్లు తొలగించారని విమర్శించారు. బెంగాల్‌లో రాజకీయ సమీకరణాలు మారి అధికారంలోకి రావాల్సిన పార్టీలు ఓటమి పాలయ్యాయన్నారు. బెంగాల్‌లో 90 లక్షల ఓట్లు తొలగించి.. 60 లక్షలు కలిపారని చెప్పారు. తెలంగాణలో వచ్చే రెండు ఏళ్లలో ఎన్నికలు లేవన్నారు. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియ ఏడాది జరపాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని తాము కోరామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. పేదల ఓట్లు తొలగిస్తే వారు సరైన డాక్యుమెంట్లు ఇవ్వలేరన్నారు. ఈ నేపథ్యంలో అందుకు 3 నెలలు సమయం ఇవ్వాలని చెప్పారు. మూడు సార్లు బీఎల్‌వోలు.. వారి ఇంటికి వెళ్లి పరిశీలన చేయాల్సి ఉందని తెలిపారు. కొన్ని చోట్ల బయట దేశస్థులు ఉన్నారనే నెపంతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సర్ జరగాల్సి ఉందని ఆకాంక్షించారు. బీజేపీకి పడని ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎవరి ఓట్లు వారే కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. జూన్ 25 నుంచి తెలంగాణలో సర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. జూలై 24 దాకా ఓటర్ల వివరాల సేకరణ ఉంటుందన్నారు. అక్టోబర్ 1వ తేదీన ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

# జనరల్ కోటాలోనూ బీసీలే రాణించాలి : పొన్నం

## - బీసీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేత



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** సామజిక న్యాయం జరగాలంటే అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలని, జనరల్ కోటాలో కూడా 50 శాతం బీసీలే రాణించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన గురుకుల సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు హైదరాబాద్‌లోని కొమురంభీం భవన్‌లో గురువారం ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి మొత్తం 508 మంది ప్రతిభావంతులను సన్మానిస్తున్నామని తెలిపారు. పదో తరగతిలో జ్యోతీ బాపూలే గురుకుల పాఠశాలలు 98.99 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర సగటును మించాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌లో కూడా పలుచోట్ల 100 శాతం ఫలితాలు నమోదయ్యాయని చెప్పారు. బీసీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించారని ముఖ్యంగా రెండో సంవ త్సరంలో 71.85 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం గర్వకారణ మన్నారు. అయితే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలు 51 శాతం మాత్రమే వచ్చాయని, ఇంకా మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు.

# సంపాదకీయం

## జాతి నిర్మాణంలో 'జుగల్బందీ'లు

ఏడు సంవత్సరాల క్రితం (6 ఆగస్టు 2019) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో నా సహచరులతో పిచ్చాపాటీ చేస్తున్నాను. అంతకు ముందు రోజు పార్లమెంటు, కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన అధికరణ 370ని రద్దు చేయడం గురించి మా సంభాషణ సాగుతోంది. కంప్యూటర్ సైంటిస్ట్ అయిన నా యువమిత్రుడు ఒకరు ఇలా వ్యాఖ్యానించారు: 'ఇప్పుడు మనం చూస్తుంది మోదీ రెండోపాలన ఆరంభం కాదు, అమిత్ షా మొదటి పాలన ప్రారంభం'. భారతదేశపు ఏకైక ముస్లిం మెజారిటీ రాష్ట్రమైన కశ్మీర్ స్థాయిని తగ్గించే పథక రచన, దాని అమలులో ప్రధానపాత్ర వహించింది కొత్త హోం మంత్రి అమిత్ షా అని మరి చెప్పనవసరం లేదు. అధికరణ 370 రద్దు అమిత్ షా పాలన ప్రారంభం అన్న వ్యాఖ్య ఒక అతిశయోక్తే. అయితే షా ఇప్పుడు భారత ప్రభుత్వంలో రెండో అత్యంత శక్తిమంతుడైన నాయకుడు మాత్రమే కాదు, ప్రధానమంత్రి మినహా మరెవరికీ లేని అధికారాలను పూర్తి స్వతంత్రతతో నిర్ణయాత్మకంగా చెలాయిస్తున్న నేత. మోదీ-షా జుగల్బందీ (ఇరువురి మధ్య అత్యంత సమన్వయంతో కూడిన రాజకీయ భాగస్వామ్యాన్ని సూచించే రూపకాలంకారమది) భారతీయ జనతా పార్టీ చరిత్రలోగానీ, స్వతంత్ర భారతదేశ పాలనా చరిత్రలోగానీ ప్రత్యేకమైనదేమీ కాదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలో జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ మధ్య భాగస్వామ్యాన్నే చూడండి. అది సార్థకమైనది, ఆదర్శప్రాయమైనది. అయితే వర్తమాన రాజకీయాల తర్క వితర్కాలు ఆ శిఖర సమానులను ప్రత్యర్థులుగా, పరస్పర శత్రువులుగా చిత్రిస్తున్నాయి. నిజానికి వారిరువురూ నిస్వార్థ స్నేహితులు, సన్నిహిత సహచరులు. దేశ విభజన కల్లోలంలో వారిరువురు అధికార స్వార్థాలకు తావివ్వకుండా తమ తమ విధ్యుక్త ధర్మాలను కలిసికట్టుగా నిర్వహించి ఉండకపోతే సమైక్య, ప్రజాస్వామిక భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించి వర్ధిల్లేదే కాదు. పటేల్ తన అసాధారణ రాజనీతిజ్ఞత, కార్యదక్షతతో భారతదేశాన్ని భౌగోళికంగా సమైక్యపరిచి, పరిపాలనా వ్యవస్థను ఆధునికీకరించారు. హిందూ మితవాదులను, వామపక్షీయులను నియంత్రించారు. డాక్టర్ అంబేడ్కర్ నిర్దేశకత్వంలో ఆరంభమైన రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియకు కాంగ్రెస్ నుంచి పరిపూర్ణ, ఫలప్రదమైన మద్దతు లభించేలా చూశారు. అదే సమయంలో లౌకిక ప్రజాస్వామ్య సమాజంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడంలో జవహర్‌లాల్ నెహ్రూ కీలకపాత్ర వహించారు. సమ్మిళిత పౌరసత్వాన్ని ప్రోత్సహించడం, మైనారిటీలకు సమాన హక్కులు కల్పించడం, జెండర్ సమానత్వాన్ని సమర్థించడం, సకల అంతరాలకు అతీతంగా వయోజన ఓటు హక్కు కల్పించడం మొదలైన ప్రగతిశీల కృషితో ఆసేతు హిమాచలం సమస్త భారతీయులలో భావోద్వేగ సమైక్యతను నిర్మించి పెంపొందించారు. పలు విషయాలలో నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు ఉన్నాయి. అయితే విశాల జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆ విభేదాలను విస్మరించి వారు కలసికట్టుగా కృషి చేశారు. డాక్టర్ అంబేడ్కర్, ఇతర నాయకులు, సమర్థులైన సివిల్ సర్వెంట్ల సహాయ సహకారాలు వారికి నిస్వార్థంగా లభించేవి. నవభారత నిర్మాణంలో నెహ్రూ--పటేల్ భాగస్వామ్యం కీలకమైన, నిర్ణయాత్మకమైన పాత్ర వహించిందని చరిత్రకారులు ధ్రువీకరించారు. 1960వ దశకంలో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన ముఖ్య కార్యదర్శిగా మాజీ దౌత్యవేత్త పి.ఎన్.హక్సర్‌ను నియమించడంతో దేశ పాలనను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసిన రెండవ భాగస్వామ్యం ప్రభవించింది. ఇందిర కేబినెట్ మంత్రులలో మహాశక్తిమంతుడుగా హక్సర్ అతి కొద్ది కాలంలోనే పరిణమించారు. ఇందిరకు కుడి భుజంగా, ప్రభావశీల సలహాదారుగా ఆయన పేరు పొందారు. ఇందిరాగాంధీకి అజరామర కీర్తిప్రతిష్ఠలు సమకూర్చిన బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం విజయంలో హక్సర్ కీలక పాత్ర నిర్వహించారు. వ్యవసాయం, అంతరిక్ష రంగాలలో ఉత్కృష్టమైన పరిశోధనలను ప్రోత్సహించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని దెబ్బతీసిన ఇందిర ఆర్థిక విధానాల నిర్ణేత కూడా హక్సరే. 1975లో ప్రధాని ఇందిర తన రెండవ కుమారుడు సంజయ్‌గాంధీకి ప్రాధాన్యమిస్తూ హక్సర్‌ను తొలుత దూరంపెట్టి, ఆ తరువాత పూర్తిగా ఉపేక్షించారు. ఇలా మొదలైన ఇందిర-సంజయ్ భాగస్వామ్యం భారత్ నిరంకుశ పాలనలోకి జారిపోవడానికి కారణమయింది. పౌర స్వేచ్ఛల అణచివేత జరిగింది. పత్రికా స్వాతంత్ర్యం హరించింది. న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి అనుకూలంగా నియంత్రించారు. పౌర, పోలీసు అధికారులు తల్లీతనయులకు పూర్తిగా విధేయులు అవడం అనివార్యమయింది. ఇందిర-హక్సర్ భాగస్వామ్యం వలే ఇందిర-సంజయ్ భాగస్వామ్యం జాతి శ్రేయస్సుకు దోహదం చేసిన సార్థక విజయాలను సాధించలేదు. దేశ పాలనలో తదుపరి ప్రముఖ భాగస్వామ్యం ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్‌సింగ్‌ది. 1991-96 సంవత్సరాల మధ్య ఈ నాయకద్వయం దేశ ఆర్థిక వ్యవస్థను లైసెన్స్-పర్మిట్-కోటా రాజ్ నుంచి విముక్తం చేశారు. దేశ ప్రజల ఆర్థిక, వ్యవస్థాపనా సామర్థ్యాలకు ఊపిరులు పోశారు. పీవీ-మన్మోహన్ భాగస్వామ్యం దేశ ప్రజల పేదరికాన్ని తగ్గించింది. మధ్యతరగతి ప్రజల సమున్నతికి తోడ్పడింది. ప్రపంచంలో దేశ ప్రతిష్ఠను ఇతోధికంగా పెంపొందించింది. పీవీ-మన్మోహన్ అనంతరం అటల్‌బిహారీ వాజపేయి -లాల్‌కృష్ణ ఆడ్వాణీ రాజకీయ భాగస్వామ్యం రంగంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కు ప్రధాన సవాల్‌దారుగా బీజేపీని నిలబెట్టేందుకు 1980లు, 1990ల్లో ఈ నాయకద్వయం కలిసికట్టుగా కృషి చేసింది. 1998-2004 సంవత్సరాల మధ్య బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు వాజపేయి ప్రధానమంత్రి, ఆడ్వాణీ హోం మంత్రి. పీవీ-మన్మోహన్‌ల ఆర్థిక సంస్కరణలను వీరు కొనసాగించారు.

# విశాఖలో జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం, హీట్ స్ట్రెస్‌పై సామర్థ్యాభివృద్ధి వర్క్ షాప్ నిర్వహణ

**- శాస్త్రీయ, సుస్థిర పరిష్కారాలపై విస్తృత చర్చలు**

**- జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం (నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం– NCAP) మరియు హీట్ స్ట్రెస్ అంశాలపై సామర్థ్యాభివృద్ధి వర్క్ షాప్‌ను విశాఖపట్నంలోని నోవోటెల్ లో బెంగళూరుకు చెందిన పరిశోధనా సంస్థ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ, ఆర్థా గ్లోబల్ సంస్థలు జీవీఎంసీ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో నగర వాయు కాలుష్య నియంత్రణ, హీట్ స్ట్రెస్ సమస్యల నివారణకు శాస్త్రీయ, సాంకేతిక మరియు సుస్థిర పరిష్కారాలపై చర్చించారు. ఈ వర్క్ షాప్‌లో సీనియర్ పాలసీ నిర్ణేతలు, ప్రభుత్వ అధికారులు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, పరిశోధకులు మరియు నిపుణులు పాల్గొని విశాఖ నగరంలో వాయు నాణ్యత నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సాంకేతిక సామర్థ్యాభివృద్ధి, డేటా ఆధారిత నిర్ణయాలు మరియు బహుళ భాగస్వామ్య వ్యవస్థల సమన్వయం ద్వారా సుస్థిర పట్టణాభివృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పరిశ్రమలు మరియు వాహనాల ద్వారా వెలువడే ఉద్గారాలను నియంత్రించడం అత్యంత అవసరమని, విశాఖ నగరాన్ని సుస్థిర మరియు వాతావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి రీజినల్ ఆఫీసర్ మరియు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ నిరంతర చర్యల వలన విశాఖ నగరంలో వాయు కాలుష్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడ్డాయని, అయినప్పటికీ కొన్ని రోజులలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 వరకు నమోదవుతోందని తెలిపారు. సి–స్టెప్ ఎయిర్ క్వాలిటీ బృందానికి స్వాగత డే మరియు డాక్టర్ పీయూష్ భరద్వాజ్, పాలసీ స్పెషలిస్ట్ అనిర్బన్ బెనర్జీ మరియు శివాని శర్మ పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్‌లో జీవీఎంసీ, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖ, పరిశ్రమల ప్రతినిధులు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. వాయు నాణ్యత నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు, శాస్త్రీయ పర్యవేక్షణ వ్యవస్థలు, ఎమిషన్ ఇన్వెంటరీలు, సోర్స్ అపోర్షన్‌మెంట్ అధ్యయనాలు, ఎయిర్ క్వాలిటీ మోడలింగ్, క్లీన్ ఎయిర్ యాక్షన్ ప్లాన్ అమలు వంటి అంశాల ప్రాధాన్యతపై నిపుణులు వివరించారు. అలాగే పట్టణ ప్రణాళికల్లో హీట్ రిస్క్ అంచనాలను సమన్వయం చేయాల్సిన అవసరాన్ని కూడా నిపుణులు వివరించారు. సాంకేతిక సెషన్లలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత వాయు నాణ్యత సవాళ్లు, భాగస్వామ్య సంస్థల సమన్వయం, అమలులో ఉన్న లోపాలు మరియు అవకాశాలపై నిపుణులు చర్చించారు. "బేసిక్స్ ఆఫ్ ఎమిషన్ ఇన్వెంటరీ అండ్ డెవలపింగ్ క్లీన్ ఎయిర్ యాక్షన్ ప్లాన్స్", "డేటా టు యాక్షన్ పైప్‌లైన్" వంటి సెషన్లలో ఎయిర్ క్వాలిటీ అబ్జర్వేషన్స్, మోడలింగ్ వ్యవస్థలు, ఎమిషన్ ఇన్వెంటరీలు మరియు వాటి ప్రాధాన్యతపై వివరించారు. వర్క్ షాప్‌లో స్వాగత డే పట్టణ వాయు కాలుష్య నియంత్రణకు రంగాల వారీ ఉత్తమ విధానాలు, స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక చర్యలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. చివరి సెషన్ "ఫ్రం హీట్ మ్యాప్స్ టు యాక్షన్" పేరుతో నిర్వహించబడగా, హీట్ స్ట్రెస్ నివారణకు మైక్రో స్థాయి హీట్ ఇంటెలిజెన్స్‌ను పాలసీ మరియు స్పందన వ్యవస్థల్లో సమన్వయం చేయాల్సిన అవసరాన్ని ఆర్థా గ్లోబల్ ప్రతినిధులు వివరించారు.

విశాఖ నగరంలో సుస్థిర వాయు నాణ్యత నిర్వహణ, వాతావరణ అనుకూల పట్టణాభివృద్ధి కోసం భవిష్యత్ కార్యాచరణ, అమలులో సవాళ్లు మరియు తీసుకోవాల్సిన చర్యలపై గ్రూప్ చర్చలు నిర్వహించారు. కార్యక్రమం పరస్పర చర్చలు, అభిప్రాయాలు జరిగినవి.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ మనీషా త్రిపాఠి, పర్యవేక్షక ఇంజనీర్లు కె.శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, తిరుమల రావు, శాంతిరాజ్, కార్యనిర్వాహక ఇంజనీర్లు గంగాధర్, ఎంఆర్ఎస్ అప్పారావు, ఈ సి డి పి ఓ ప్రసన్న వాని, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వాసుకి జీవీఎంసీ ఎస్ ఆర్ యు ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజామణి, బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యంతోనే మహిళ మృతి... సీసీ ఫుటేజీలో స్పష్టంగా వెల్లడి




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఈనెల 10వ తేదీన జరిగిన ప్రమాద ఘటన కేవలం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే సంభవించినట్లు సిసి ఫుటేజ్ వివరిస్తుంది. ఆరోజు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఒక ప్రమాదం సంభవించగా, ఆ ప్రమాదంలో మహిళ మృతి చెందడం జరిగింది. మహిళా ప్రయాణికురాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగినట్లు ఆర్టీసీ అధికారులు, డ్రైవర్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు బాధిత మహిళ బంధువులు ఆరోపిస్తూ ఆరోజు ఆందోళన చేపట్టారు. ఆ ప్రమాద ఘటనకు సంబంధించి ఒక సీసీ ఫుటేజ్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నడిచి వెళ్తున్న ప్రయాణికురాలిని బస్సు డైరెక్ట్‌గా ముందు నుంచి ఢీ కొట్టటం వల్ల ప్రమాదం సంభవించినట్లు సిసి ఫుటేజ్ వివరిస్తుంది. ఈ ఘటనపై ఆర్టీసీ అధికారులు స్పందించి భాధితురాలు కుటుంబానికి న్యాయం చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.


**డ్రైవర్‌పై చర్యలు తీసుకున్నాం :**

ఈ ప్రమాదానికి సంభందించి ఆర్టీసీ డ్రైవర్ను బాధ్యుడను చేస్తూ డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించినట్లు ఆర్టీసీ డిపిటివో తెలిపారు. ఆయన తెలుపుతూ డ్రైవర్‌పై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసి క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. కోర్టు ద్వారా నిర్ణయం చేయబడిన పరిహారం భాధిత కుటుంబానికి చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# జీవన ఎరువులపై అవగాహన పెంచాలి

**- ఉత్పత్తి కర్మాగార తనిఖీలు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశం**

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జిల్లాలో రైతులు జీవన ఎరువులను వినియోగం పెంచే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయధికారి ఎన్.విజయ్ కుమార్ ఆదేశించారు. సామర్లకోట మండలం, పంద్రవాడ గ్రామంలో గల సంహిత సోలుషన్స్, జీవన ఎరువులు మరియు పురుగుమందులు ఉత్పత్తి కర్మాగారాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కర్మాగార లైసెన్సులు, రిజిస్టేర్లు, పరికరాలు వాటి పని తీరులను పరిశీలించారు. జీవన ఎరువులు, జీవన పురుగు మందుల వాడకం పెంచాలని ఆయన సూచించారు. రైతులకు వీటి పైన అవగాహనా కల్పించాలని, అందుకు గాను గ్రామాలలో ప్రయోగాత్మక కార్యక్రమాలు నిర్వహించి వాటి పనితీరుని రైతులకి స్వయంగా చూపించాలన్నారు. ఈ ఎరువులు భూసారానికి ఎంతగా దోహదపడతాయి అనే అంశాలపై రైతులలో అవగాహనా తీసుకు వచ్చేందుకు కొరకు. ఎఫ్సివో, పిసిఓ ప్రకారం ఉత్పత్తి



చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిం చిన ఎడల తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయధికారి వి మురళీధర్, వ్యవసాయ అధికారులు ఏ గాయత్రీ దేవి, ఎన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రెవెన్యూ పిజిఆర్ఎస్ గ్రామసభలు





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో సామర్లకోట పెద్దాపురం మండలాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పీజిఆర్ఎస్ గ్రామ సభలను నిర్వహించారు. సామర్లకోట తహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉండూరు, వల్లూరు, మామిళ్ళదొడ్డి గ్రామాలకు సంబంధించి ఉండూరు గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. అలాగే పెద్దాపురం మండలానికి సంబంధించి తాసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో తాటిపర్తి గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి, రైతుల నుంచి వారి సమస్యలపై వినతులు స్వీకరిం చారు. ప్రతి నెల ఒక గ్రామంలో నాలుగు పర్యా యాలు ఈ గ్రామ సభలు నిర్వహించనున్నట్టు తహ సిల్దార్లు చెప్పారు. ప్రజల సమస్యలను స్వీకరించి, సత్వరం వాటికి పరిష్కార మార్గం చూపించేందుకు ఈ పిజిఆర్ఎస్ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. కాగా గత వారంలో నమోదైన సమస్యలకు సంబంధించి పరిష్కార మార్గాల చర్యలను ప్రజలకు, రైతులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో చేర్పించాలంటూ ఇంటింట ప్రచారం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం వి కె రాయపురం గ్రామంలో ప్రభుత్వ బడిలో కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత, ప్రోత్సాహంపై ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ ఇంటిశీటికి తిరుగుతూ పాఠశాలలలో విద్యార్థుల నమోదు డ్రైవ్‌ను చేపట్టారు. మాధవపట్నం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర వివి సత్యనారాయణ, మామిళ్ళదొడ్డి హెచ్ యమ్ కనకలత, టికెఎస్వి లక్ష్మి, పిల్లి దుర్గాప్రసాద్‌లు అంగన్వాడీ టీచర్లతో కలసి నిర్వహించారు. ఈ ఏడాది పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకే అధిక శాతం మార్కులు వచ్చిన విషయాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను వివరించారు. కాగా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు పాఠశాలలో అడ్మిషన్ పత్రాలు నింపి తల్లిదండ్రులకు అందజేశారు.

# జ్ఞానం, చురుకుదనం - పోటీ భావన అభివృద్ధిపై అవగాహన



**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం వేళంగి శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో యువతకు సాధారణ జ్ఞానం, చురుకుదనం, పోటీ భావన అభివృద్ధిపై పాట్నీడి వెంకట రంగయ్య, గ్రాడ్యుయేట్స్ యూత్ ప్రతినిధి ఎర్ర విక్రమ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువత సాధారణ జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు చురుకుదనం, ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలని సూచించారు. వివిధ పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు అవసరమైన పద్ధతులు, సమయ నిర్వహణ, వ్యక్తిత్వ వికాసంపై ఆయన శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత ఆసక్తిగా పాల్గొని పలు అంశాలపై సందేహాలు నివృత్తి చేసుకున్నారు.


# రమణి కళ్యాణం.. పెళ్లి పాట అదిరింది




సినిమాకి పాటలు హిట్ అయితే ఆ సినిమాపై అంచనాలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. ముఖ్యంగా పెళ్లి పాటలు ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అయితే అవి ఫంక్షన్స్ నుంచి సోషల్ మీడియాలో వరకు ఎక్కడైనా వినిపిస్తుంటాయి. ఇప్పుడు రమణీ కళ్యాణం టైటిల్ సాంగ్ కూడా అలాంటి ఫీల్‌నే తీసుకొచ్చింది. ఇప్పటికే టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు టైటిల్ ట్రాక్‌తో ఆ ఆసక్తిని మరింత పెంచేసింది. వినగానే హుషారుగా అనిపించే ట్యూన్, పెళ్లి వాతావరణాన్ని గుర్తు చేసే విజువల్స్, ఫీల్‌గుడ్ ఎనర్జీ ఈ పాటకు పెద్ద ప్లస్ అయ్యాయి. పాట మొత్తం ఒక అందమైన పెళ్లి సంబరంలా సాగుతూ ప్రేక్షకులను మంచి మూడ్‌లోకి తీసుకెళ్తోంది. హరి చరణ్, రమ్యా బెహరా తమ వాయిస్‌తో పాటకు మంచి ఎనర్జీ తీసుకొచ్చారు. పూర్ణచారి రాసిన లిరిక్స్ వెంటనే గుర్తుండిపోయేలా ఉన్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ సూరజ్ ఎస్ కురుప్ ఇచ్చిన ట్యూన్ చాలా ఫ్రెష్‌గా అనిపిస్తోంది. ఒక్కసారి వింటే మళ్లీ వినాలనిపించేలా కంపోజ్ చేశారు. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఫ్యామిలీ ఫంక్షన్స్‌లో ఈ సాంగ్ ఎక్కువగా వినిపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజువల్స్ కూడా పాటకు మరో హైలెట్‌గా నిలిచాయి.

సూర్య వశిష్ట, దీప్షిక చంద్రన్ జంట చాలా క్యూట్‌గా కనిపించింది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా అనిపించింది. కలర్‌ఫుల్ వెడ్డింగ్ సెటప్, లైవ్లీ విజువల్స్ పాటను మరింత అందంగా మార్చాయి. విజయ్ ఆదిరెడ్డి దర్శ కత్వంలో తెరకెక్కుతున్న రమణీ కళ్యాణం సినిమాను కైట్స్ క్రియేటివ్స్ నిర్మిస్తోంది. కోర్ట్ ఫేం రామ్ జగదీష్ స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. టీజర్ తర్వాత ఇప్పుడు టైటిల్ సాంగ్ కూడా మంచి బజ్ తీసుకురావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# స్మార్ట్ ఎస్కేప్: ముందే గెస్ చేసిన బంగారం!




టాలీవుడ్‌లో ప్రస్తుతం నెలకొన్న థియేటర్ల సంక్షోభం నేపథ్యంలో సమంత రూత్ ప్రభు నటిస్తున్న తాజా చిత్రం మా ఇంటి బంగారం వాయిదా పడటం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రం మే 14న విడుదల కావాల్సి ఉండగా.. చిత్ర బృందం దీనిని జూన్ 19కి వాయిదా వేసింది. మే నెలలో ఉన్న మంచి వెకేషన్ సీజన్‌ను వదులుకుంటున్నారని మొదట్లో అభిమానులు ఆందోళన వ్యక్తం చేసినా.. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే సమంత టీమ్ తీసుకున్నది అత్యంత తెలివైన నిర్ణయమని స్పష్టమవుతోంది. పరిశ్రమలోని సంక్షోభాన్ని ముందే పసిగట్టి బంగారం అడుగులు వేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తెలంగాణలో ఎగ్జిబిటర్లకు, నిర్మాతలకు మధ్య రెవెన్యూ వాటా విషయంలో పెద్ద యుద్ధమే నడుస్తోంది. అద్దె విధానం కంటే పర్సంటేజీ షేరింగ్ విధానమే ముద్దని థియేటర్ యజమానులు భీష్మించుకుని కూర్చున్నారు. ఈ వివాదం ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. ఒకవేళ మే 14న మా ఇంటి బంగారం విడుదల చేసి ఉంటే.. ఈ గొడవల వల్ల థియేటర్ల కౌంటింగ్ తగ్గడమే కాకుండా వసూళ్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండేది. ఈ వివాదం వల్ల ఎదురయ్యే నష్టాన్ని ముందే ఊహించి నిర్మాత కం నటి అయిన సమంత టీమ్ ఒక మెట్టు వెనక్కి వేసి పెద్ద ప్రమాదాన్ని తప్పించుకుంది. అయితే ఒకవైపు ఈ గొడవలు ఇలా రన్ అవుతుండగానే మరో అరడజను సినిమాలు థియేటర్లలోకి దూకడానికి సిద్ధమవుతున్నాయి. సూర్య నటించిన వీరభద్రుడు (మే 14, తమిళనాడులో కొన్నిచోట్ల 15 తేదీలు) ఇప్పటికే బాక్సాఫీస్ బరిలోకి దిగగా, కేడీ ది డెవిల్ (మే 15), దృశ్యం 3 (మే 21), అగ్లీ స్టోరీ (మే 21) వంటి చిత్రాలు క్యూలో ఉన్నాయి. వీటితో పాటు మే 22న రమణి కళ్యాణం, పురుషహ వంటి సినిమాలు కూడా విడుదల కానున్నాయి. మా ఇంటి బంగారం తప్పుకున్న ఈ గ్యాప్‌లో వస్తున్న ఈ చిత్రాల పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. వివాదం పరిష్కారం కాకుండానే ఈ అరడజను సినిమాలు విడుదలకు సాహసం చేయడం ఇప్పుడు కత్తి మీద సాములా మారింది. ఒకవేళ ఎగ్జిబిటర్లు అనూహ్యంగా ఏదైనా కఠిన నిర్ణయం తీసుకుంటే అప్పటికే థియేటర్లలో రన్నింగ్‌లో ఉన్న సినిమాలకు కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయం. సినిమా ఫలితం ఎలా ఉన్నా ఇలాంటి పరిశ్రమ గొడవల వల్ల వసూళ్ల దెబ్బతింటే నిర్మాతలకు బోలెడంత లాస్ మిగులుతుంది. ఈ రిస్క్ తీసుకోవడానికి సిద్ధపడిన మేకర్ల నిర్ణయం సరైనదా కాదా అన్నది థియేటర్లకు వచ్చే ఆడియెన్స్ స్పందనను బట్టి తెలుస్తుంది.

మొత్తానికి టాలీవుడ్ ప్రస్తుత స్థితిని గమనిస్తే మే 24 లోపు విడుదలవుతున్న చిత్రాలకు ఒక రకమైన అగ్నిపరీక్ష అని చెప్పవచ్చు. ఈ క్లిష్ట సమయంలో మా ఇంటి బంగారం తనను తాను సురక్షితంగా జూన్ నెలకు మార్చుకుని ఒక స్మార్ట్ ఎస్కేప్ ప్లాన్ చేసింది. సామ్ తీసుకున్న ఈ నిర్ణయం నష్ట నివారణకు ఒక చక్కని ఉదాహరణగా నిలుస్తోంది. మిగిలిన సినిమాలు ఈ వివాదాల సుడిగుండంలో ఎలా గట్టెక్కుతాయో వేచి చూడాలి.

# అనుకున్నట్లే షాక్ ఇచ్చిన రామ్.. ఇదేదో వేటలా ఉందే..





టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఒక ఊహించని షాక్ ఇచ్చారు. తన 23వ సినిమాతో అతను నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా కొత్త అవతారం ఎత్తబోతున్నారు. 'రాపో 23' పేరుతో ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌కి రామ్ స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు మెగాఫోన్ పట్టనుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఒక స్టార్ హీరో తన సినిమాను తానే డైరెక్ట్ చేసుకోవడం అనేది అరుదుగా జరిగేది. అందుకే ఈ చిత్రంపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇక సినిమాను ఒక 'సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్'గా రామ్ సిద్ధం చేస్తున్నారు. లేటెస్ట్‌గా విడుదల చేసిన పోస్టర్‌లో రామ్ లుక్ చాలా ఇంటెన్సివ్‌గా ఉంది. 'వీర' అనే పాత్రను పరిచయం చేస్తూ విడుదలైన ఈ పోస్టర్‌లో రామ్ వెనక నుంచి కనిపిస్తున్నారు. లెదర్ జాకెట్, వి కట్ హెయిర్ స్టైల్‌తో పాటు బ్యాక్ గ్రౌండ్‌లో డార్క్ థీమ్ చూస్తుంటే ఇదొక సిటీ బ్యాక్ డ్రాప్‌లో సాగే గ్రిప్పింగ్ క్రైమ్ స్టోరీ అని హింట్ ఇస్తున్నాయి. 'ద స్టోరీ ఆఫ్ ఎ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్ లైన్ చూస్తుంటే, ఒక ఒంటరిగా వేటాడే పవర్ ఫుల్ క్యారెక్టర్‌ను రామ్ డిజైన్ చేసినట్లు అర్థమవుతోంది. గత కొన్నేళ్లుగా రామ్ తన సినిమాల విషయంలో రొటీన్ మాస్ ఫార్ములాను వదిలి కొత్తగా ప్రయత్నించాలని చూస్తున్నారు. 'ఆంధ్రా కింగ్' సమయంలోనే ఆయన మేకింగ్ ప్రాసెస్‌లో ఎంతగా ఇన్వాల్వ్ అయ్యారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు దర్శకత్వ బాధ్యతలు కూడా తీసుకోవడం వెనుక తన విజన్ ను వెండితెరపై పక్కాగా హైలెట్ అవుతుందనే తపన కనిపిస్తోంది. ఒక దర్శకుడు చెప్పే కథలో హీరో ఒదిగిపోవడం ఒక ఎత్తు అయితే, తన మనసులోని కథను తానే తెరకెక్కించడం మరో ఎత్తు. ఈ కంటెంట్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సౌండ్ చేస్తుందో చూడాలి. ఈ ప్రాజెక్ట్ కోసం రామ్ తన సొంత ప్రొడక్షన్ హౌస్ 'రాపో సినిమాటిక్స్'ను రంగంలోకి దించారు. కృష్ణ పోతినేని నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమా మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా భారీగా ప్లాన్ చేస్తున్నారట. నెలల తరబడి స్క్రిప్ట్ వర్క్ మీద కూర్చున్న రామ్, ఈ పాత్ర కోసం కంప్లీట్‌గా ఫిజికల్ మేకోవర్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తోంది. టాప్ టెక్నీషియన్స్‌తో కలిసి ఆయన చేస్తున్న ఈ సైకలాజికల్ థ్రిల్లర్, రామ్ కెరీర్‌లోనే ఒక విభిన్నమైన ప్రయత్నం అని చెప్పొచ్చు. ప్రస్తుతం టాలీవుడ్‌లో నటులు దర్శకులుగా మారడం ఒక ట్రెండ్‌గా మారుతోంది. అయితే రామ్‌లాంటి బిజీ హీరో తన కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం విశేషం.

జూన్ నుంచి షూటింగ్ మొదలుపెట్టి డిసెంబర్ 2026 నాటికి థియేటర్లలోకి తీసుకు రావాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. రామ్ తీసుకున్న ఈ నిర్ణయం ఆయన కెరీర్ గ్రాఫ్‌ను మళ్ళీ పైకి తీసుకెళ్తుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. తన ఇమేజ్‌కి సరిపోయేలా మాస్‌తో పాటు మెదడుకు మేత ఇచ్చే అంశాలను కూడా రామ్ ఈ కథలో మిక్స్ చేస్తున్నట్లు సమాచారం.

మొత్తానికి రామ్ బర్త్ డే అప్ డేట్ తో టాలీవుడ్‌లో కొత్త డిస్కషన్ మొదలైంది. ఒక హీరోగా మనకు తెలిసిన రామ్, దర్శకుడిగా తన వాయిస్‌ను ఎలా వినిపిస్తారనేది ఇప్పుడు అసలైన కిక్. ఈ డిసెంబర్ రేసులో 'వీర' తన సత్తా చాటుతాడో లేదో తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాలి.

# అప్పుడు ఓకే.. మరి ఇప్పుడేమైంది జాన్వీ?



హీరోయిన్ జాన్వీ కపూర్ ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె, పాన్ ఇండియా రేంజ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకునే దిశగా ముందుకెళ్తున్నారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. దేవర ప్రమోషన్స్‌లో చురుగ్గా పాల్గొన్న జాన్వీ.. ఇప్పుడు పెద్ది విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారనే ప్రశ్న వినిపిస్తోంది. 2018లో బాలీవుడ్‌లో ధడక్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, మొదట్లో గ్లామర్ పాత్రలతో ఆకట్టుకున్నా.. తర్వాత యాక్టింగ్‌కు స్కోప్ ఉన్న కథలను కూడా ఎంపిక చేసుకుంటూ వచ్చారు. ఈ క్రమంలోనే ఆమె టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది దేవర సినిమాతోనే. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కిన ఆ చిత్రంలో తంగం అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో కనిపించారు. దేవర పార్ట్-1లో జాన్వీ పాత్రకు స్క్రీన్ స్పేస్ తక్కువగా ఉన్నప్పటికీ.. ఆమె కనిపించిన పాటలు మాత్రం ఫుల్ వైరల్ అయ్యాయి. ముఖ్యంగా చుట్టమల్లే, దావూదీ పాటల్లో ఎన్టీఆర్‌తో ఆమె కెమిస్ట్రీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. అంతేకాదు, కథ పరంగా అసలు డ్రామా దేవర పార్ట్-2లో ఉంటుందని స్వయంగా జాన్వీ చెప్పడం కూడా అప్పట్లో ఆసక్తి పెంచింది. అయితే సినిమాకు ముందు జరిగిన ప్రమోషన్స్‌లో మాత్రం జాన్వీ యాక్టివ్‌గా కనిపించారు. ముంబై ట్రైలర్ లాంచ్ నుంచి చెన్నై ప్రెస్ మీట్ వరకు వరుస కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాలీవుడ్ ప్రేక్షకులకు సినిమాను దగ్గర చేయడానికి ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. చెన్నై ఈవెంట్‌లో తమిళంలో మాట్లాడి సర్ప్రైజ్ చేశారు. మొత్తంగా దేవర ప్రమోషన్స్‌లో ఆమె కీలక పాత్ర పోషించారనే చెప్పాలి. ఇప్పుడు అదే జాన్వీ.. తన రెండో తెలుగు చిత్రం పెద్ది విషయంలో మాత్రం కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా రూపొందిస్తున్న ఆ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో జాన్వీ అచ్చియ్యమ్మ అనే పవర్ ఫుల్ రోల్‌లో కనిపించనున్నారు. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న కుటుంబానికి చెందిన ధైర్యమైన అమ్మాయిగా కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, చికిరి చికిరి పాటలో జాన్వీ పూర్తిగా పల్లెటూరి అమ్మాయి లుక్‌లో కనిపించారు. అందుకే సినిమా ఆమెకు నటిగా మరింత గుర్తింపు తీసుకురావొచ్చనే అభిప్రాయం కూడా ఉంది. అయితే సినిమా విడుదలకు ఇంకా దాదాపు 20 రోజులు మాత్రమే ఉండగా.. ఇప్పటివరకు జాన్వీ ప్రమోషనల్ ఈవెంట్లలో కనిపించలేదు. సోషల్ మీడియాలో కూడా పెద్దగా సందడి చేయడం లేదు. పెద్ది పాన్ ఇండియా చిత్రం కావ డంతో.. బాలీవుడ్ మార్కెట్ పరంగా జాన్వీ ప్రమోషన్స్‌కు రావడం సినిమాకు ప్లస్ అవుతుందని అభిమానులు భావిస్తు న్నారు. దీంతో దేవర సమయంలో ఫుల్ యాక్టివ్‌గా కనిపించిన జాన్వీ.. ఇప్పుడు ఎందుకు సైలెంట్‌గా ఉన్నారనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. అయితే మూవీ రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో త్వరలోనే ఆమె ప్రమోషన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. మరి లాస్ట్ స్టేజ్‌లో ప్రమోషన్స్‌లో జాన్వీ ఎంతవరకు యాక్టివ్‌గా కనిపిస్తారో చూడాలి.

# సీతంలో రెగ్యులర్ డిప్లమా కోర్సులు ప్రారంభం






**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో 5 రెగ్యులర్ డిప్లమా కోర్సులు డిప్లమా ఇన్ కెమికల్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఆర్టిఫికెట్ ఇంటెలిజెన్స్ ఢమిషిన్ లెర్నింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో ప్రతి ఒక్క తల్లిదండ్రులు పాలిటెక్నిక్ ప్రాముఖ్యతను తెలుసుకొని తమ పిల్లలను అత్యుత్తమ నైపుణ్యాలతో అది తక్కువ వయసులో మంచి జీతంతో ఉద్యోగాలను సంపాదించుకునే విధంగా డిప్లమా కోర్సులలో చేరే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. మన విజయనగరంలో మంచి ప్రమాణాలతో మరియు మంచి అర్హత అనుభవం కలిగిన అధ్యాపకులు, అత్యుత్తమమైన మౌలిక సదుపాయాలు, గ్రంథాలయం, మంచి ప్రయోగశాలలు కలిగి ఉన్న సీతం కళాశాలలో రెగ్యులర్ డిప్లమా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు అలాగే ఈ డిప్లమా కళాశాలకు ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన డాక్టర్ జి.టి.నాయుడు ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే సీతంలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ 7 నవంబర్ 2025 ప్రారంభించినట్లు తద్వారా క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ పరిశోధనలకు ఒక అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా మారుతుందని అలాగే క్వాంటం టెక్నాలజీలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్, సైబర్ రెసిలెన్స్ మరియు ఇంటెలిజెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్స్‌లో అంతర్విభాగ పరిశోధనను ప్రోత్సహిస్తుంది. ఇప్పటివరకు, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ 17 పరిశోధన ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకుంది. వాటిలో, 15 ప్రాజెక్టులు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్‌కు సంబంధించినవి. రెండు ప్రాజెక్టులు సామాజిక సమస్యలపై దృష్టి సారిస్తున్నాయి: "వృద్ధులపై హింస" మరియు "విజయనగరం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో సంక్షేమ పంపిణీలోని అంతరాలను పరిశీలించడం." ప్రధాన సాంకేతిక ప్రతిపాదనలలో స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ కోసం క్వాంటం అల్గారిథమ్‌లు మరియు వాతావరణ సూచన కోసం ఎ.ఐ – ఆధారిత క్వాంటం కంప్యూటింగ్ ఉన్నాయి. సీతం ఒక జాతీయ సదస్సులో "క్వాంటం–సామర్థ్యం గల స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్" అనే పరిశోధనా పత్రాన్ని కూడా సమర్పించింది. ఈ సంస్థ ఐ.బి ఎమ్ క్వాంటం అకాడెమియా డే, ఎక్యూవి కార్యక్రమాలు మరియు క్వాంటం అల్గారిథమ్స్‌పై జరిగిన ఏ క్యూ వి – ఐ బి ఎం కార్యశాలలో పాల్గొన్నారు. క్యూలాక్స్ మరియు క్యూఅర్ప్ ప్లాట్‌ఫారమ్‌లతో కూడిన ఫుజిట్సు ప్రైమ్ హెచ్‌పిసి ఎఫ్ ఎక్స్ 700 మౌలిక సదుపాయాలను ఉపయోగించి, ప్రతిష్టాత్మకమైన ఫుజిట్సు క్వాంటం సిమ్యులేటర్ ఛాలెంజ్‌లో పాల్గొనడం ఒక ప్రధాన మైలురాయి. ఈ పరిశోధన క్యూబిఒ ఫార్ములేషన్లు, హైబ్రిడ్ కంప్యూటేషనల్ వర్క్‌ఫ్లోలు, మరియు సాంప్రదాయ కంప్యూటేషనల్ బేస్‌లైన్‌లతో పోల్చి ధృవీకరించడంపై దృష్టి సారించింది. అధ్యాపకులు మరియు విద్యార్థులను అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను నేర్చుకోవడానికి నిరంతరం ప్రోత్సహిస్తున్నందుకు మరియు ఆవిష్కరణల ఆధారిత బలమైన పరిశోధనా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నందుకు సీతం యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కళాశాల డీన్ ఆర్ & డి డాక్టర్ వి.జి.ప్రసూన తెలియజేశారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** కొత్త అగ్రహారం మూడో వీధిలో ఉన్న బ్లూమింగ్ మైండ్స్ ప్లే స్కూల్ అండ్ డే కేర్‌లో వేసవి శిక్షణ శిబిరం ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రారంభమైంది. పిల్లలకు వేసవి శిక్షణ శిబిరాలు కేవలం వినోదం మాత్రమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయి. పాఠశాల పుస్తకాలకు అతీతంగా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం. సెలవుల్లో టీవీలు, మొబైల్ ఫోన్‌లకు పరిమితం కాకుండా శారీరక ఆటపాటల ద్వారా పిల్లలు ఆరోగ్యంగా మరియు ఉత్సాహంగా ఉంటారు. రకరకాల కృత్యాలలో పాల్గొనడం వల్ల వారి ఆలోచనా విధానం మెరుగుపడుతుంది మరియు దాగి ఉన్న ప్రతిభ బయటకు వస్తుంది. వేసవి శిబిరాలు పిల్లల మానసిక ఉల్లాసానికి, వారిలోని ప్రతిభను గుర్తించడానికి ఒక వేదికలా పనిచేస్తాయి. ఇవి పిల్లలను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# స్వర్ణ గ్రామాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**డెంకాడ, (విజయనగరం), (రాజధాని వార్తలు):** గురువారం డెంకాడ స్వర్ణ గ్రామాన్ని (సచివాలయం) ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలను ఆరా తీశారు. ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన జనగణన ప్రక్రియ, భూ రీ–సర్వే పురోగతి మరియు మ్యుటేషన్ (భూ మార్పిడి) దరఖాస్తుల పరిష్కారంపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి జాప్యం ఉండకూడదని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ సచివాలయం, పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ కార్యాలయ ప్రాంగణాన్ని మరియు గ్రామ వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. కలెక్టర్ వెంట పలువురు రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధే పార్టీ విజయానికి కారణం

## - 80 కుటుంబాలు తెదేపాలో చేరిక

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధే పార్టీ విజయానికి కారణమని, ఈ అభివృద్ధిని చూసి కూటమి ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం సాయంత్రం సామర్లకోట పట్టణంలోని 129, 131 బూత్‌ల పరిధిలో 80 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక కార్యక్రమం ఆర్భాటంగా జరిగింది. పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, 129 131 బూత్‌ల ఇన్చార్జి మళ్ళా గణేష్ విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ఏ సమయంలోనైనా అభివృద్ధి కార్యక్రమాలకే ప్రాధాన్యతనిచ్చిందన్నారు. వైసిపి పాలనలో నాయకులు సంపాదనే లక్ష్యంగా చేసుకుని అభివృద్ధిని పక్కన పెట్టారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగిన పార్టీ విజయానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో సభ్యత్వం పొందేందుకు ప్రజలు అధిక సంఖ్యలో ముందుకు వస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. సామర్లకోట పట్టణంలో ఎన్నడూ లేని విధంగా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, అన్ని సామాజిక వర్గాలకు సంబంధించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు.




**80 కుటుంబాలు చేరిక :**

కార్యక్రమంలో భాగంగా 129, 131 బూత్ల పరిధిలో 80 కుటుంబాలకు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు రాగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోనూ, పట్టణంలోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అందరినీ కలుపుకొని పార్టీలో ప్రజల చేరికలను వేగవంతం అభివృద్ధిని చూసి అనేకమంది ప్రజలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సముఖంగా ఉన్నందున అలాంటి వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, రాజా సూరిబాబు రాజు, గోలి వెంకట అప్పారావు చౌదరి, నూనె రామారావు, ఎండి సైఫుల్ల, ఆయా వార్డులకు చెందిన పార్టీ అధ్యక్షులు, నాయకులు, రెండు బూతుల పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో జిల్లా ఎస్పీ పూజలు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామిని గురువారం రాత్రి కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భీమేశ్వర స్వామి వారినీ, బాలా త్రిపుర సుందర అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ నంది మండపంలో ఆలయ అర్చకులు జిల్లా ఎస్పీకి వేద ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి ఎబిజి తిలక్, ఎస్ఐ మూర్తి, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, పోలీస్ సిబ్బంది, దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీల భర్తీకి ఎంపికలు




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా పెద్దాపురం డివిజన్ పరిధిలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల ఖాళీల భర్తీలకు గాను ఇంటర్వ్యూలను గురువారం నిర్వహించారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో అడిషనల్ డిఎంహెచ్వో డా.ప్రశాంతి, పెద్దాపురం ఆర్డీవో ఎన్ శ్రీధర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తల ఖాళీలకు, హెల్పర్ల ఖాళీలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వారు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం ప్రాజెక్టు అధికారిణి జి ఉష మాట్లాడుతూ పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉండగా దానికి నలుగురు దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. అలాగే 24 హెల్పర్ పోస్టు ఖాళీగా ఉండగా వాటి కోసం 80 దరఖాస్తులు వచ్చినట్టు ఆమె చెప్పారు. వీరందరికీ జిల్లా స్థాయి అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఆమె తెలిపారు. అయితే ఈ ఖాళీలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను త్వరలో అధికారులు వెల్లడిస్తారని ఆమె తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో సిడిపివోలు జి ఉష, టిడిఆర్ పద్మావతి, అధిక సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు.

# రెండు పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత



**వాకాడు, (రాజధాని వార్తలు):** వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో ఇంటి పెద్దలను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రెండు కుటుంబాలకు శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు, ప్రోత్సాహకులు, ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, మధు కిరణ్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ఆలయ ధర్మకర్తలు మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఇరవై అయిదు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా దామోదరరెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రెండు కుటుంబాలకు విదేశాలలో ఉన్నప్పటికీ ఆర్థిక చేయూతనందించిన దాతలకు, సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. సంస్థ ప్రతినిధి దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ పుష్పగిరి రాధాకృష్ణమూర్తి అకాల మరణంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి కుటుంబానికి సత్యసాత్విక్‌కు పదిహేను వేల రూపాయలు, విస్సా సుబ్రహ్మణ్య శర్మ, నాగరత్నమ్మ దంపతుల మరణంతో ఆర్థికంగా అసౌకర్యంగా ఉన్న వారి కుటుంబానికి రూపేష్ శర్మకు పదివేల రూపాయలు దాతల దాతృత్వంతో అందించడం జరిగిందన్నారు. దాతలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల అశోక్ కుమార్, నాసిన హరీష్, శిరీష, శ్రీరామసేన సభ్యులు హరీష్, శివకుమార్, వంశీ, పవన్, వినయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కనీసం 30 కుటుంబాల వివరాలు సేకరించండి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జనగణన సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు రోజుకు కనీసం 30 కుటుంబాలను సందర్శించి వారి డేటాను సేకరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి జి రత్నమణి ఆదేశించారు. సామర్లకోటలో జరుగుతున్న జనగణన ప్రక్రియను స్థానిక కొట్లమ్మ చెరువు గట్టు ఏరియాలో గల 20వ హౌస్ బ్లాక్ లిస్టింగ్ ఫీల్డ్ సర్వేను ప్రత్యేక అధికారి రత్నమణి గురువారం మున్సిపల్ అధికారులతో కలసి పరిశీ లించారు. ఈ సందర్బంగా ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ల పనితీరుపై తనిఖీ చేసి ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. నిర్దిష్ట గడువులో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సూపర్‌వైజర్లు ప్రతి ఎన్యూమరేటర్ ప్రతిరోజు కనీసం 30 కుటుంబాల డేటా పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య, అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, టిపివో మంజుల తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ నేపాలీ ముఠా దోపిడీ కేసు.. ప్రధాన నిందితుల అరెస్ట్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** జవహర్‌నగర్ నేపాలీ ముఠా దోపిడీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మమత అలియాస్ మీనా కడాయత్, ఆమె భర్త రమేశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేపాల్ సరిహద్దుల్లో ఈ దంపతులు అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. చోరీ జరిగిన రోజు యజమాని ద్విచక్ర వాహనాన్ని తీసుకుని దుండగులు పరారయ్యారు. ఆ బైక్‌ను యాప్రాల్లోని పెట్రోల్ బంకు వద్ద వదిలి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఏజెంట్ భీమ్‌ను పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితులను రేపటిలోగా హైదరాబాద్‌కు తరలించనున్నట్లు సమాచారం. అలాగే ఈ కేసులో మిగిలిన నిందితులు నేపాల్‌లో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ దంపతులను బంధించి.. నేపాలీ ముఠా దోపిడీకి పాల్పడిన విషయం తెలిసిందే. దాదాపు 75 తులాల బంగారం, 20 కిలోల వెండితో దుండగులు పరారయ్యారు. ఈ దోపిడీపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హైదరాబాద్‌కు హైస్పీడ్ రైలు కనెక్టివిటీపై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** హైస్పీడ్ రైలు కారిడార్లపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముంబై, చెన్నై, బెంగళూరుకు హైస్పీడ్ రైలు కనెక్టివిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర రైల్వేశాఖతో కలిసి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047కు హైస్పీడ్ రైల్ ప్రాజెక్టులు కీలకమని చెప్పుకొచ్చారు. పారిశ్రామిక, ఐటీ, పర్యాటక రంగాలకు ఈ ప్రాజెక్ట్‌తో ప్రయోజనకరమని తెలిపారు. హైదరాబాద్ – పుణె – ముంబై కారిడార్‌లకు సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేయాలని మార్గ నిర్దేశం చేశారు. 671 కిలోమీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. తెలంగాణలో 93 కిలోమీటర్లమేర భూసేకరణ అవసరమని తెలిపారు. హైదరాబాద్ – బెంగళూరు, చెన్నై కారిడార్లకు 123 కిలోమీటర్ల భూసేకరణ




కావాలని చెప్పారు. HMDA, GMR, రైల్వేశాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతులపై చర్యలకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు.

# కాంగ్రెస్‌ను కేంద్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యం : సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** గాంధీ కుటుంబానికి దేశంపై విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దగ్గర తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని.. కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్టం చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ పేరును ఒప్పిస్తామని తెలిపారు.

**దేశానికి కూడా సేవలందిస్తా..**

ఇండియా కూటమి తరపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఇక్కడి ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పది శాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై బిగ్ అప్‌డేట్.. మంత్రి పొంగులేటి ప్రకటన

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. తొలి విడతలో మూడు లక్షలకు పైగా ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పుకొచ్చారు. 2.90 లక్షల ఇళ్ల గ్రౌండింగ్ పూర్తి అయిందని.. ఇప్పటికే 50 వేల గృహప్రవేశాలు పూర్తి చేశామని వివరించారు. వరంగల్, ఖమ్మం జిల్లా హౌసింగ్, రెవెన్యూ అంశాలపై శుక్రవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. మరో 2 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశామని ప్రస్తావించారు. ఐటీడీఏ ప్రాంతాలకు అదనపు ఇళ్లు కేటాయిస్తున్నామని తెలిపారు.

**అర్హులందరికీ ఇళ్లు..**

అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు 3, 4 విడతలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాత ఇందిరమ్మ లబ్ధిదారులకు కూడా




కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. 600 చదరపు అడుగుల ఇళ్ల బిల్లులు క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఫారెస్ట్, సింగరేణి అడ్డంకులు సృష్టించవద్దని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉచిత ఇసుక సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఖమ్మం, వరంగల్‌లో భూ వివాదాలపై జాయింట్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. రోవర్స్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలు పరిష్కారమవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం : శ్రీధర్‌బాబు



**సంగారెడ్డి, (రాజధాని వార్తలు):** తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో TGIIC చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్–2కి శ్రీకారం చుట్టారు.

**1500 మంది మహిళలకు ఉపాధి..**

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి TGIIC చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

**పటాన్‌చెరులో మొదటగా పరిశ్రమలు ఏర్పడ్డాయి:దామోదర రాజనర్సింహ**

ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగిన విధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

**సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలు తీసుకువచ్చాం: జగ్గారెడ్డి**

మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు BHEL, BDL, ODF లాంటి కేంద్ర సంస్థలను తీసుకు వచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

# నీట్ విద్యార్థులది వ్యవస్థ చేసిన హత్య.. మోదీ ప్రభుత్వంపై రాహుల్ ధ్వజం

**ఇంటర్నెట్ డెస్క్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు.

**విద్యార్థులు ఓడిపోలేదు..**

లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనో వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గోవాలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారు' అని ఆందోళన వ్యక్తం చేశారు.

**148 పరీక్షల కుంభకోణాలు..**

2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగు చూశాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీ




ఎంటీ, ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని అన్నారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని ధ్వజమెత్తారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు.

**ఎవరినీ వదిలిపెట్టం..**

'మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు' అంటూ మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీని ఉద్దేశించి, 'మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలి?' అని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్ప కుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 'ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం' అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# అమరావతి స్టీల్ బ్రిడ్జిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు : ఏడీసీఎల్



**అమరావతి, (రాజధాని వార్తలు):** బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీఎల్) స్పష్టం చేసింది. ఏడీసీఎల్ విడుదల చేసిన వివరణలో, స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో అత్యంత పొడవైన గడ్డర్లను ప్రత్యేక సాంకేతిక విధానాలతో తయారు చేసి జాయింట్ చేస్తారని తెలిపింది. ఈ ప్రక్రియలో గడ్డర్లు మిల్లీమీటర్ల స్థాయిలో ఖచ్చితత్వంతో బేరింగ్‌లపై అమర్చాల్సి ఉంటుందని పేర్కొంది. ఒకవేళ గడ్డర్లు సరైన స్ట్రెట్ లైన్‌లో కూర్చోని పరిస్థితుల్లో, జాయింట్లను విడదీసి మళ్లీ సరిచేయడం సాధారణ సాంకేతిక ప్రక్రియేనని వివరించింది. వంతెన నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేవని, నిర్మాణ భాగాలను తొలగించాల్సిన అవసరం కూడా రాలేదని ఏడీసీఎల్ స్పష్టం చేసింది. గడ్డర్ల అమరికలో ఇంజినీరింగ్ ప్రమాణాల ప్రకారం చిన్న సవరణలు మాత్రమే చేపట్టినట్లు తెలిపింది. స్టీల్ బ్రిడ్జి నిర్మాణం అత్యంత భద్రతా ప్రమాణాలతో కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న ఈ స్టీల్ వంతెన ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకుంటోందని, దీని నిర్మాణంలో నాణ్యత, భద్రత అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఏడీసీఎల్ పేర్కొంది. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

# భూగర్భ జలాలు పెంచడానికి కృషి చేయాలి : మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఓఅండ్ఎం పనులు, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి సంవత్సరంలోనే రెండు విడతలుగా ఓఅండ్ఎం పనుల కోసం రూ.708 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. నేడు కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, అత్యవసర మరమ్మతుల పనుల కోసం రూ.397 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి కనీస నిర్వహణ పనులు చేయలేదని విమర్శించారు. అత్యవసర పనుల కోసం రూ.10 లక్షలు దాటితే.. కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే షార్ట్ టెండర్లు పిలిచేలా కేబినెట్ ఆమోదించిందని అన్నారు. ఖరీఫ్ నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తిచేసేలా సీఈ స్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. ఓఅండ్ఎం పనులకు సంబంధించి ప్రతి వారం పనుల వివరాలు, వర్క్ ప్రోగ్రెస్ రిపోర్టు అందించాలన్నారు.

జలధారకు, ఓఅండ్ ఎం పనులను కూడా సమన్వయం చేసి.. భూగర్భ జలాలు పెంచడానికి కృషి చేయాలని సూచిం చారు. ఈ నెలలో జలధారపై కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్, ముఖ్యమంత్రి చంద్రబాబు.. కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌కు ఇరిగేషన్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ శశిభూషణ్, కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ది స్కూల్ బస్సులను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదర్ నాయుడు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ బస్సులను శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.దామోదర నాయుడు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులను తీసుకెళ్ళు బస్సుల కండీషన్లు, ఫిట్‌నెస్, సంబంధిత పత్రాలను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన బస్సులను విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మేనేజ్మెంట్‌కు తెలిపారు. విద్యార్థులతో కూడిన బస్సులు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. రాబోవు విద్యా సంవత్సరానికి వేసవి సెలవుల్లోనే బస్సుల కండీషన్లు, రిపేర్లు పట్ల మేనేజ్మెంట్ జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.దామోదర నాయుడు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం

**అమరావతి, (రాజధాని వార్తలు):** స్టీల్ వంతెనల నిర్మాణంలో అత్యంత పొడవైన గడ్డర్లు తయారు చేసి జాయింట్ చేస్తారు. ఇలా జాయింట్ చేసేటప్పుడు గడ్డర్లు స్ట్రయిట్ లైన్‌లో మిల్లీమీటర్ల ఖచ్చితత్వంతో బేరింగ్‌ల పైన కూర్చోవాలి. ఒక్కోసారి ఇలా కూర్చోని పక్షంలో ఐరన్ గడ్డర్ల జాయింట్లను విడదీసి సరిచేయడం జరుగుతుంది.అంతే తప్ప వంతెన నిర్మాణంలో ఏ భాగాలను కూడా తొలగించలేదు. స్టీల్ వంతెన అత్యంత సురక్షితంగా, బలంగా ఉంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీ ఎల్). బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. స్టీల్ వంతెనల నిర్మాణంలో అత్యంత పొడవైన గడ్డర్లు తయారుచేసి జాయింట్ చేస్తారు.

ఇలా జాయింట్ చేసేటప్పుడు గడ్డర్లు స్ట్రయిట్ లైన్‌లో మిల్లీమీటర్ల ఖచ్చితత్వంతో బేరింగ్‌లపైన కూర్చోవాలి. ఒక్కోసారి ఇలా కూర్చోని పక్షంలో ఐరన్ గడ్డర్ల జాయింట్లను విడదీసి సరిచేయడం జరుగుతుంది. అంతే తప్ప వంతెన నిర్మా ణంలో ఏ భాగాలను కూడా తొలగించలేదు. స్టీల్ వంతెన అత్యంత సురక్షితంగా, బలంగా ఉంది.

# విజయవాడ జీజీహెచ్ ఘటనపై మంత్రి సత్యకుమార్ సీరియస్

**అమరావతి, (రాజధాని వార్తలు):** విజయవాడ కొత్త సర్వజన ఆసుపత్రి (న్యూ జీజీహెచ్)లో జరిగిన షాకింగ్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఓ రోగికి శస్త్రచికిత్స అనంతరం తొలగించిన కాలి భాగాన్ని కుక్క నోట కరుచుకుని ఆస్పత్రి బయట తిరిగిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగుల భద్రత, పరిశుభ్రత విషయంలో ఇలాంటి ఘటన జరగడం వైద్య వ్యవస్థ నిర్లక్ష్యానికి నిదర్శనమని మంత్రి మండిపడ్డారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని, బాధ్యులపై తక్షణ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్, సెక్యూరిటీ, పర్యవేక్షణ అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రాధికారెడ్డిని ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక పంపాలని కూడా



కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఆస్పత్రుల సూపరింటెండెంట్లను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో కుక్కల సంచారం లేకుండా చూడాలని, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు.

# నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో కీలక నిందితుడి అరెస్టు

**ఢిల్లీ:** నీట్ యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ప్రొఫెసర్ పి.వి.కులకర్ణిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అరెస్టు చేసింది. నిందితుడిని పుణెకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా గుర్తించిన అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తరఫున పరీక్ష ప్రక్రియలో కొన్నేళ్లుగా కులకర్ణి పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రశ్నపత్రాలను పొందే అవకాశం ఆయనకి దొరికింది. ఏప్రిల్ చివరి వారంలో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సహాయంతో పేపర్ లీక్ కుట్రకు పాల్పడినట్లు సీబీఐ అధికారులు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్రలోని పుణెలో తన నివాసంలో ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ తరగతులను కులకర్ణి నిర్వహించినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. మనీషా సహాయంతో పలువురు విద్యార్థులను సమీకరించి వారికి రహస్యంగా కోచింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీట్ ప్రశ్నపత్రాలను లీక్ చేసినట్లు ఆరోపించారు. ఈ తరగతుల్లోనే ప్రశ్నలు, సరైన జవాబులను విద్యార్థులకు చెప్పారని అధికారులు తెలిపారు. ఆ ప్రశ్నలు మే 3న నిర్వహించిన అసలు నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రాల్లో వచ్చాయని వెల్లడించారు.




దీంతో మే 14న మనీషాను అరెస్టు చేయగా.. నేడు కులకర్ణిని అరెస్టు చేశారు. కాగా, ఈ కేసుకు సంబంధించి జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, అహల్యానగర్ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఏడుగురిని సీబీఐ అరెస్టు చేసింది. వారిలో ఐదుగురిని ఇప్పటికే కోర్టులో హాజరుపర్చగా.. ఏడు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. గురువారం అరెస్టయిన మిగిలిన ఇద్దరు నిందితులను ట్రాన్సిట్ రిమాండ్ నిమిత్తం పుణెలోని కోర్టులో హాజరుపరిచారు. తదుపరి విచారణ కోసం ఆ ఇద్దరినీ ఢిల్లీకి తరలించనున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan